# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం     తెలుగు పత్రిక

సంపుటి : 01   సంచిక : 36   శుక్రవారం   24- 10 - 2025   పేజీలు : 4   వెల. 2 /-

## కేబినెట్ కీలక నిర్ణయం

## ఇద్దరు పిల్లల నిబంధన

# ఎత్తివేత



హైదరాబాద్, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయ తీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగింపునకు కేబినెట్ నిర్ణయం తీసు కుంది. హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరించారు. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పునరుద్ధ రించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యం తో చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసు కుంది. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్

2 లో

## కవిత కీలక వ్యాఖ్యలు



యాదగిరిగుట్ట, హైదరాబాద్, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇవాళ(గురువారం) దర్శించుకున్నారు. కవితకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని ఉద్ఘాటించారు కవిత. తెలంగాణ జాగృతి .. సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాల గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. రాజకీయాల గురించి తెలంగాణ జాగృతి తరఫున మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తానని... అందులో ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. పార్టీలు ఉ ండటం పెద్ద విషయం

2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక..

### కాంగ్రెస్‌పై ఓ రేంజ్‌లో ఫైరైన కేసీఆర్..




సిద్దిపేట, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించా రు. కేసీఆర్‌తో ఇవాళ (గురువారం) ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగు కుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పు కొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వ యంతో పనిచే యాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.

జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శిం చారు. కాంగ్రెస్ దుష్టపాలనపై

2 లో

## కాంగ్రెస్.. మజ్లిస్ అభ్యర్థిని నిలబెట్టింది



హైదరాబాద్, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరక్క మజ్లిస్ క్యాండిడేట్‌ను తమ అభ్యర్థిగా నిలబెట్టిందని, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ సానుభూతి ఓట్ల కోసం వస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావుఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజ కవర్గ ప్రజలు రాజకీయ చైతన్య వంతులు. తప్పకుండా బీజేపీ అభ్యర్థికి పట్టం కడుతారని ఆయన అన్నారు. బుధవారం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉ ప ఎన్నిక నేపథ్యంలో వెంగళరావునగర్ డివిజన్ యాదగిరినగర్ నుంచి ఎన్నికల ప్రచారం, పాదయాత్రను బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ స్టిక్కర్లను గోడలకు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపిం చారు. ఆ రెండు పార్టీలు తెలం గాణను ఏవిధంగా దోచుకున్నాయో గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియజె బుతామని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలను తెలుసు కుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారం లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తో బీఆర్ఎస్ కీలక నేతల భేటీ..



సిద్దిపేట, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో గులాబీ పార్టీ కీలక నేతలు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో ఇవాళ(గురువారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ బాస్ కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్వర్ రెడ్డి చర్చిస్తున్నారు ఈ సమావేశంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజ్ శ్రావణ్, రసమయి బాలకిషన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, పద్మ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై బీఆర్ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సిట్టింగ్ స్థానాన్ని తామే మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కేటీఆర్, హరీశ్‌రావులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విస్తృత్తంగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది

## ఐటీ కారిడార్‌లో కాల్పులు.. ఒకరికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : మేడ్చల్ జిల్లాలోని పోచారం ఐటీ కారిడార్ పరిధిలో కాల్పులు ఘటన కలకలం రేపింది. సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రహీం కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో సోనూ పక్కటెముకుల్లోకి బుల్లెట్లు దూసుకు వెళ్లాయి. దీంతో అతడు తీవ్రంగా గాయ పడ్డాడు. అనంతరం ఇబ్రహీం అక్కడి నుంచి పరారై య్యాడు. కాల్పులు శబ్దంతో స్పందించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సోనూను నగరంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చారు.వైద్యులు అతడికి అత్యవసర చికిత్స అందిస్తు న్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఇబ్రహీం గోవులను ఇతర రాష్ట్రాలకు తరలిస్తాడు. ఈ సమాచారాన్ని గోరక్ష దళ్‌కు అందిస్తున్నాంటూ సోనూపై ఇబ్రహీం కక్ష పెంచుకున్నాడు. ఆ క్రమంలో గత నెలలో సైతం గోవులను తరలిస్తున్న కంటైనర్‌ను తన కారులో సోనూ వెంబడించడంతో ఇబ్రహీం మరింత కోపం పెంచుకున్నాడు. అయితే రాంపల్లి నుంచి ఘట్‌కేసరి వైపు కారులో వెళ్తున్న సోనూను ఇబ్రహీం వెంబడంచారు. యానంపల్లి వద్ద సోనూ కారును ఇబ్రహీం అడ్డుకున్నాడు.అనంతరం సోనూను పక్కనే ఉన్న వెంచర్‌లోకి ఇబ్రహీం తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుంది. దీంతో తన వెంట తెచ్చుకున్న తుపాకీతో సోనూపై ఇబ్రహీం రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో రక్తపు మడుగులో సోనూ కుప్పకూలిపోయాడు. దీంతో ఇబ్రహీం అక్కడి నుంచి పరారైయ్యాడు. అయితే పోలీసులు ఇబ్రహీం కోసం గాలిస్తున్నారు. అతడిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## 908 కేజీల

### గంజాయి పట్టివేత..

హైదరాబాద్, అక్టోబర్ 23 క్రైమ్ కౌంటర్ న్యూస్ : నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.70 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్లో దీని ధర రూ.2.70 కోట్లు ఉ ంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు.ఈ కేసులో %ూ%-1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ (డ్రైవర్/ గంజాయి ట్రాన్స్‌పోర్టర్, %ూ%-2 షేక్ సోహైల్,

2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. కాంగ్రెస్‌పై ఓ రేంజ్‌లో ఫైరైన కేసీఆర్..

ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# కవిత కీలక వ్యాఖ్యలు

కాదని... ఆయా పార్టీలతో ప్రజలకు మేలు జరగాలని సూచించారు కవిత.తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. ఎల్లుండి నుంచి 4నెలల పాటు 'జనం బాట' కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటానని వెల్లడించారు. 'జనం బాట' కార్యక్రమానికి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సుల కోసమే తాను ఇక్కడకి వచ్చానని చెప్పుకొచ్చారు. మొన్న తిరుపతి, ఇప్పుడు యాదాద్రి దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి దేవుడు తనకు ఇవ్వాలనే దైవ దర్శనం చేసుకుంటున్నానని వివరించారు కవిత. ఈ నెల 25వ తేదీన తమ సొంతూరు నిజామాబాద్ నుంచి 'జనం బాట' కార్యక్రమం ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం 33జిల్లాల్లో 4నెలలు పాటు జరుగుతుందని వివరించారు. తాను ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఉంటానని.. అక్కడి సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు. మేధావులు, విద్యావంతులు, రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాలను కలుస్తానని వెల్లడించారు. ప్రజాసమస్యలను ఏవిధంగా పరిష్కారం చేయాలనే విషయంపై దృష్టి పెడతానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిని చక్కగా పునర్నిర్మించారని ఉద్ఘాటించారు కవిత.

యాదాద్రి గుడి ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు. తాను ఇవాళ యాదాద్రి ఆలయానికి వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్‌లను చూశానని... అలాకాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్‌లు, చిత్రపటలే ఇక్కడ ఉండేలా చూడాలని కోరారు. మళ్లీ యాదాద్రికి తాను వస్తానని... అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తెలంగాణ జాగృతి ఎన్జీవోగా ఆవిర్భవించి 19ఏళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు, రాజకీయ సమీకరణాల గురించి తాను మాట్లాడానని పేర్కొన్నారు కవిత.

## 908 కేజీల గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్ట్

%ూ%-3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రెహమాన్, ఒడిశాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడిగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. వారి నుంచి ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు.గంజాయిని హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ.3 నుంచి రూ.5లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం..!

పీడిత ప్రాంతా లకు సాగు, తాగునీటిని అందించే ఎస్ఎల్ బీసీ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు కేబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకు వచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి తెలిపారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది.ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోయాయి. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ ఆమోదించిందని మంత్రి వెల్లడించారు. 2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బీ సీ ని పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించుకుంది. 2. బీసీ రిజర్వేషన్ల పై ఇప్పటికే హై కోర్ట్ మధ్యంతర తీర్పు, సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

స్థానిక ఎన్నికలపై హైకోర్ట్‌లో ఉన్న ఒక పిటిషన్ నవంబర్ 3న విచారణకు రానుంది. ఆ రోజున హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకే నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం జరిగింది. ఆ రోజున రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ తీర్మానించింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తో ఆర్డినెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్డినెన్స్ ప్రతిపాదన ఫైలును గవర్నర్ గారికి పంపించాలని మంత్రివర్గం ఆమోదించింది.

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తి చేయాలని కేబినెట్ చర్చించింది. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ నగర్ టిమ్స్, సనత్ నగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినెట్ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ నిర్మాణలను ఎక్కడ చేపట్టాలనే దానిపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నాటి రామగుండం థర్మల్ స్టేషన్ (%ూ-దీ% 62.5 మెగావాట్ల యూనిట్) కాల పరిమితి ముగిసినందున దానిని తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేండ్ల విద్యుత్తు డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్తు శాఖను కేబినేట్ ఆదేశించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి అనుసరించాల్సిన వ్యూహాలను నివేదించాలని సూచించింది.

## బిపిటి 5204 ఫౌండేషన్ సీడ్స్ రకాన్ని వాడండి, అధిక దిగుబడులు పొందండి

## ఏ.ఈ.ఓ. ఎస్.కె. సల్మా మేడం.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, తొగర్రాయి. అక్టోబర్ 23 ( తోళ్ళ గురునాథం జిల్లా బ్యూరో)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో " గ్రామ, గ్రామాణ నాణ్యమైన విత్తనం" అనే కార్యక్రమంలో భాగంగా గురువారం తొగర్రాయి గ్రామంలో గుండపునేని ప్రభాకర్ రావు అనే రైతు పొలంలో వేసిన బిపిటి 5204 ఫౌండేషన్ సీడ్ రకాన్ని ఏఈఓ సల్మా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది రైతులు, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనేకమైన నాసిరకం కంపెనీలకు ఆకర్షితులై దళారులను నమ్మి కల్తీ విత్తనాలు కొని మోసపోయి పంట సరియైన దిగుబడి లేక దేశంలో, రాష్ట్రంలో, రైతుల పరిస్థితి ఇంత దినంగా మారుతుందని, ఆలోచిస్తూ ఆరు కాలాలు రాత్రి అనక పగలు అనక 24 గంటలు పొలంలోనే తిరుగుతూ వేసిన పంట ఎలా పండుతుందో, ఎంత దిగుబడి వస్తుందో, అనే ఆలోచనతో ఎటు తోచక దయనీయమైన స్థితిలో ఉన్న రైతుల పరిస్థితిని ఆలోచించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఉన్న రైతులకు మంచి శుభవార్త అందిస్తూ బిపిటి 5204 పౌండేషన్ సీడ్స్ ప్రొడక్షన్ ద్వారా నాణ్యమైన విత్తనాలను అందిస్తున్న సందర్భంలో తొగర్రాయి గ్రామానికి చెందిన గుండపునేని ప్రభాకర్ రావు మరియు కొంతమంది రైతులు ఈ విత్తనాలను వాడుతూ ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచినారు. ఈ విత్తనం తో కల్తీలకు తావు లేకుండా ఎకరానికి 40-50 బస్తాల దిగుబడి పొందే అవకాశం ఉందని, ఈ ఫౌండేషన్ విత్తనం తో సీడ్ ప్రొడక్షన్ ద్వారా గ్రామం లోని ఇతర రైతులు ఈ నాణ్యమైన విత్తనాన్ని వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుండపునేని ప్రభాకర్ రావు మరియు కొంతమంది రైతులు, ఏఈఓ సల్మా మేడం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో లక్ష్మీదేవి దేవాలయం దగ్గర ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, తొగర్రాయి. అక్టోబర్ 23 ( తోళ్ళ గురునాథం జిల్లా బ్యూరో )** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో గురువారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లక్ష్మీదేవి దేవాలయం దగ్గర కోదాడ వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సీఈవో. మంద వెంకటేశ్వర్లు, ఏఈఓ. ఎస్కే.సల్మా, పిఎసిఎస్. డైరెక్టర్స్ గుండపునేని ప్రభాకర్ రావు, కాసాని రమాదేవి, కలసి ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రం "ప్రజా పాలన" లో "మాట తప్పని" "మడిమ తిప్పని " అనే నినాదంతో మన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మన గ్రామంలో ఈరోజు అనగా గురువారం ఐకెపి సెంటర్ ను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని, మన రాష్ట్రంలో రైతుల యొక్క పరిస్థితిని గమనించి రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరను నిర్ణయించాలని, వారికి క్వింటాకి 500 రూపాయలు బోనస్ ప్రకటించి, ఇచ్చి ఈ సీజన్లో కూడా మన ప్రభుత్వం బోనస్ ను ఇస్తుందని, మన రైతులు పండించే ప్రతి గింజను ఈ ఐకెపి సెంటర్ లోనే విక్రయించాలని, ఎలాంటి సందేహాలకు తావు లేకుండా సజావుగా ఈ కొనుగోలు కేంద్రాలు నడపాలని, రైతులను తాలు, తేమ, అనే సాకులతో ఇబ్బందులకు గురి చేయవద్దని, రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ కేంద్రాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవటానికి వెనకాడదని, మన రైతులు బాగుంటేనే, మన రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, కాసాని రమాదేవి, సీఈవో మంద వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ. ఎస్ కే. సల్మా, సెంటర్ ఇంచార్జ్ బాలేబోయిన వీరబాబు, మరియు గ్రామ రైతులు లిక్కి ఉపేంద్రరావు, కుక్కడప్పు చిన్న వీరయ్య, బాలేబోయిన నరసింహారావు, మాజీ ఎంపీటీసీ లిక్కి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జడ వెంకటేశ్వర్లు, తూముల ఏడుకొండలు, బాలేబోయిన వెంకన్న, కందుల నాగరాజు, మామిడి కాశయ్య, బాలే బోయిన శ్రీను, సంఘ సిబ్బంది ఉపేందర్, ప్రసాదు, రాజశేఖర్, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి -మీసాల ఉపేందర్

**క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు అక్టోబర్ 23** తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 25.10.2025 న హుజూర్ నగర్ పట్టణం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటీసిలఫోరం మాజీ జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వ తరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నాయి అని,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్స్యూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్‌లు తీ [illegible] లని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యూమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ లు అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు.



## జాబ్ మేళాకు యువత భారీ సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్నగర్ అక్టోబర్ అక్టోబర్ 23** జాబ్ మేళాకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయని యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.

ఈ నెల 25 (శనివారం ) హుజూర్నగర్ పట్టణం లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పి కే .నరసింహ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. కంపెనీల వారీగా స్టాల్స్ కేటాయింపుల వివరాలను అందజేయాలనీ సింగరేణి ప్రతినిధి చందర్ ను కలెక్టర్ ఆదేశించారు.రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థులు ఎక్కువగా నిలబడకుండా రంగాల వారీగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ , స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న వెంచర్ లను పరిశీలించి పార్కింగ్ ఏర్పాటు చేసి కుర్చీలు ఏర్పాటు చేయాలని, రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, భోజనాల వద్ద ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు సూచించారు. జాబ్ మేళా ప్రాంగణానికి అప్రోచ్ రోడ్లను వేయాలని, మొబైల్ టాయిలెట్స్, అభ్యర్థుల సౌకర్యార్థం జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని, వర్షం కురిసిన వాటర్ ప్రూఫ్ టెంట్ లను జాబ్ మేళా ప్రాంగణం,స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి , ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ,డి ఎస్ పి ప్రసన్న కుమార్,సింగరేణి ప్రతినిధి చందర్,జిల్లా ఉపాధి కల్పనాధికారి శంకర్, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,సరోత్తం రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి దొంగరి వెంకటేశ్వర్లు,గెల్లి రవి,తన్నీరు మల్లిఖార్జున్, పోతు భాస్కర్,కలెక్టర్ వెంట ఉన్నారు.

## తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఫోటో జ్ఞాపికతో కలిసిన...

**శేఖర్ క్రైమ్ కౌంటర్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి. నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ.**





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ:-** గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఫోటో ఫోటో జ్ఞాపికతో కలిసి పరిచయంతోపాటు జ్ఞాపికను అందజేయడం జరిగింది. జర్నలిస్టుగా. నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో గా విధులు నిర్వహిస్తున్న వంటి శేఖర్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడంతో పాటు ప్రజల కోసం మెరుగైన సేవలు చేయడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయకం. ఈ సందర్భంగా తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఐపిఎస్ శేఖర్ ను అభినందించారు. ఏ సమస్య ఉన్న మ దృష్టికి నేరుగా తీసుకురావాలి అని పోలీసులు ఉన్నది ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల కోసమే పనిచేస్తాను అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ క్రైమ్ కౌంటర్ జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి . నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ తో పాటు కల్వకుర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ టౌన్ నాగేంద్ర ఐటిఐ ఇన్స్టిట్యూట్లో 23 - 25 బ్యాచ్ కి సర్టిఫికెట్లు అంద చేత



**క్రైమ్ కౌంటర్ న్యూస్** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు విద్యానగర్ శ్రీ నాగేంద్ర ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఐటిఐ కోర్స్ పూర్తయిన సందర్భంగా2023 - 2025వ సంవత్సర బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 25/10/2025 వ తారీకు న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాబ్ మేళాలో నిరుద్యోగులు ఉద్యోగ బాధ్యతలుగా చేయటానికి గౌ" మంత్రివర్యులు శ్రీ ఉత్తమ కుమార్ రెడ్డి హుజూర్నగర్ లో జాబ్ మేళాను ప్రకటించడం జరిగింది. మీరందరూ జాబ్ మేళాలో పాల్గొని మంచి పెర్ఫార్మన్స్ తో మిర్యాలగూడ తో పాటు ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న నాగేంద్ర ఇన్స్టిట్యూట్ ఐటిఐ కి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ,17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లావూరి రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆడోత్ అశోక్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్.అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ని కలిసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ.** బిఆర్ఎస్. అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ని కలిసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈరోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఇన్చార్జిలతో జరిగిన సమావేశంలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి %ౘ% బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పాల్గొని ఉప ఎన్నికల ఇంచార్జ్ లకు దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా సమావేశానంతరం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు..

## మెగా జాబ్ మేళా ను కె. ఆర్. ఆర్. విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరు.

### కళాశాల ప్రిన్సిపల్ డా. హదస్సా రాణి.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అక్టోబర్ 23 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )**తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సీ సీ ల్), తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (డీట్) ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం ఈ నెల తేదీ. 25-10-2025 న (శనివారం) హుజూర్ నగర్ పట్టణంలో పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనుక హుజూర్ నగర్ లో మెగాజాబ్ మేళా నిర్వహిస్తోంది. కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.హదస్సా రాణి ఒక ప్రకటన లో తెలిపారు. విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ మరియు బయోడేటా తో హాజరవ్వగలరని కళాశాల ప్లేస్ మెట్ అధికారి డా.బి. సైదిరెడ్డి తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులకు భోజన సదుపాయం కలదు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి శివధర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛంతో శాలతో సన్మానం చేసిన...

## చింతపల్లి వెంకటయ్య గౌడ్...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: -** గురువారం హైదరాబాద్ లోని లక్డికాపూల్ డిజిపి కార్యాలయం లో గురువారం తెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారి డిజిపి శివధర్ రెడ్డిని. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన. చింతపల్లి వెంకటయ్య గౌడ్ కలిసి శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా డీజీపీ కి కలకొండ గ్రామంలో ఇటీవల జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ గేట్స్ సీసీ కెమెరాలు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని సైబర్ క్రైమ్ దొంగతనాలు వంటి వాటిని అరికట్టేందుకు సీసీ కెమెరాలు భార్యకేట్లు పనిచేయడంలో ఉపయోగకరంగా పడుతున్నట్లుగా. డిజిపి శివధర్ రెడ్డికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు. సీసీ కెమెరాలను భారీ గేట్లను ప్రారంభించడానికి ఒకరోజు ముఖ్యఅతిథిగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో. నాగిల్ల మాసయ్య. చింతపల్లి మల్లేష్. కే యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట సబ్ డివిజన్ లో మెగా రక్తదాన శిబిరం క్యాంపు ఏర్పాటు...

### అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్..



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి అచ్చంపేట: -** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ తోటి సబ్ డివిజనల్ ఆఫీసర్ డిఎస్పి శ్రీనివాస్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ని నిర్వహించడం జరిగింది , ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్లో పోలీస్ ఆఫీసర్స్ మరియు యువకులు పాల్గొని బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది , బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొన్న యువకులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అచ్చంపేట సీఐ నాగరాజు అమరాబాద్ సీఐ శంకర్ తో పాటు సబ్ డివిజన్ సంబంధించిన సబ్ ఇన్స్పెక్టర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

## పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.కీసర సంతోష్ రెడ్డి.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ మోతే, అన్నారిగూడెం. అక్టోబర్ 23 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం అన్నారిగూడెం గ్రామలలో గురువారం
" చేను, చలక" సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి.
ఇట్టి కార్యక్రమంలో "చేను చలక" సీఈఓ మోహన్ రావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, మరియు నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ మరియు కోదాడ నియోజకవర్గ నిరుద్యోగులకు గొప్ప సువర్ణ అవకాశం.

### చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి. పిసిసి డెలికేట్, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అక్టోబర్ 23 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఈ నెల 25న హుజుర్నగర్ పట్టణం లో పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎస్ సీ సీ ఎల్ , డీట్ సౌజన్యంతో మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సారధ్యం లో నిర్వహించే మెగా జాబ్ మేళాను కోదాడ పట్టణ మరియు కోదాడ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోగలరు.
తేదీ: 25 -10- 2025 శనివారం
సమయం ఉదయం 8.30నుంచి సాయంత్రం 5.00గంటల వరకు.
వేదిక పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్, హుజూర్ నగర్.
విద్యార్హత టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ.
వయో పరిమితి 18 నుంచి 40 సంవత్సరాలు.
నిరుద్యోగులు క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.
నిరుద్యోగులు వచ్చేటప్పుడు ఐదు సెట్లు రెస్యూమ్ తీసుకొని రాగలరు.
ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.

మీ
టీపీసీసీ డెలికేట్, కోదాడ బారు అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.

## కమ్యూనిటీ అవగాహన కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు...

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:** గురువారం కల్వకుర్తి మండలం లోని రఘుపతిపేట గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్తుల సహకారంతో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది. గురువారం నాగర్ కర్నూల్ ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి వెంకటరెడ్డి చేతుల మీదుగా కల్వకుర్తి సీఐ నాగార్జున కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి మరియు రఘుపతిపేట గ్రామస్తులు హరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలస్వామి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో కెమెరాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి వెంకటరెడ్డి. సిఐ నాగార్జున. ఎస్ఐ మాధవరెడ్డి. వారి సిబ్బంది పాల్గొన్నారు.




# నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.

## గుండెపంగు రమేష్ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అక్టోబర్ 23 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని కోరుతూ నిరుద్యోగులు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.

కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండెపంగు రమేష్, గంధం పాండు లు మాట్లాడుతూ, ఈనెల 25న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద పెద్ద కంపెనీలు సుమారుగా 205 కంపెనీలు హుజూర్నగర్ మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, ఇంత పెద్ద ఎత్తున అన్ని కంపెనీలు పాల్గొనటం తెలంగాణ రాష్ట్రంలో ఇదే మొదటిసారి అని ఇప్పటివరకు 12,000 మంది పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్ష అని, ఈ యొక్క గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి పుల్లయ్య, పాస్టర్ యెషయా, కోదాడ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు, మాజీ కౌన్సిలర్ కుడుముల లక్ష్మీనారాయణ, ఎస్ కే. బాజన్, కాసర్ల రాజు, జోగు సైదులు, మచ్చ ఉపేందర్, కాంపాటి యాకోబు, గంధం రాకేష్, మస్తాన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి అవుతున్నాయి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ అక్టోబర్ 23** జాబ్ మేళాకు ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణం లోని జాబ్ మేళా నిర్వహించే పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రాంగణాన్ని గురువారం రాత్రి ఆయన పరిశీలించి కంపెనీల వారీగా స్టాల్స్ లను ఎలా కేటాయించాలో నిర్వహకులకు సూచించారు.జడ్పీ సీఈఓ వివి అప్పారావు, ఆర్డీఓ శ్రీనివాసులు, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం, సింగరేణి ప్రతినిధి చందర్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ మల్లిఖార్జున్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోలీసు అమరవీరులకు గుర్తుగా నాగర్ కర్నూల్ టౌన్ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన...జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: –** పోలీస్ అమరవీరుల దినోత్సవం గుర్తుగా నాగర్ కర్నూల్ జిల్లా టౌన్ లో జిల్లా పోలీస్ ఆఫీసర్ తోటి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు తో పాటు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి డీఎస్పీలు . సిఐలు ఎస్సైలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం పాల్గొనడం జరిగింది.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో......

## ఐక్యరాజ్య సమితి అవగాహన దినోత్సవం




**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 23:** కొత్తగూడ సఫారీ నగర్ లోని న్యూ బ్లూమ్ హైస్కూల్ లో ఐక్యరాజ్యసమితి అవగాహన దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పూలపల్లి వెంకటరమణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమిష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాల ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ అని అన్నారు. 1945 అక్టోబర్ 24వ తేదీన 51 దేశాలతో ఏర్పాటై ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉందన్నారు. ఐక్యరాజ్యసమితిలో 193 సభ్యదేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, రెండు దేశాలు తాత్కాలికంగా గుర్తించ బడ్డాయని తెలిపారు. భారతదేశం కూడా త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం దేశాల సరసన చేరుతుందని ఆశిద్దామని అన్నారు. అప్పుడే మన దేశ ప్రభావం కూడా ప్రపంచ దేశాలపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపూరి గ్రామం నా గుండెకాయ లాంటిది ఎమ్మెల్యే సామెలు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 23:** తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో ఎన్ జి ఆర్ ఎస్ పథకం కింద 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన తెలంగాణ ఉద్యమ కారులు అభివృద్ధి ప్రదాత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతోనే ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గుండెపూరి గ్రామంలో ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం కోసం చేశానని అన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. గుండెపురి గ్రామాన్ని అన్ని విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గుండె పూరి గ్రామ ప్రజలు నా గుండెకాయ లాంటి వారు అని అన్నారు. తిరుమలగిరి మాలిపురం చౌరస్తా నుండి వాయ గుండెపురి పస్తాల శాంతినగర్ క్రాస్ రోడ్ వరకు రోడ్డు నిర్మాణ పనులు మరో వారం రోజుల్లో మొదలవుతుందని అన్నారు. సిద్ధి సముద్రం గ్రామపంచాయతీ నుండి మొండి చింత తండా గ్రామం వరకు, చౌల్ల తండా నుండి వయ రూప్ల తండా బండ రామార%శీ% గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు అయినది త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి అవుతుంది తర్వాత పనులు మొదలయితుందని అన్నారు. గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య అయినా నా దృష్టికి తీసుకురండి నేను పరిష్కరిస్తానని , గుండెపురి ప్రజలకు అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు , నాయకులు , ప్రతి ఒక్కరూ అందరూ సమిష్టిగా కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



తహసిల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్ , సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలకృష్ణ, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, గ్రామ నాయకులు కొమ్ము సోమన్న, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, బోండ్ల వంశీ, చింతపల్లి శేఖర్, రాములు, లకావతు సైదా నాయక్, సైదులు, ఆరోగ్య సంబంధిత అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 23:**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన మునిగాల ఆరోగ్యం మరణించగా, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివదేహానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన శాతబోయిన రమేష్ యాదవ్ తల్లి శాతబోయిన బాలమ్మ మృతిచెందగా, ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి అనిల్ తల్లి తాళ్లపెల్లి సరోజన మరణించగా, ఆమె పార్థివదేహానికి కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 23:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ ప్రచారంలో మాజీమంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,కిరణ్ నాయక్,వారికల శ్రీనివాస్, సాయి, లోకేష్, తదితరులు కలిసి పాల్గొని కారుగుర్తు కి ఓటు వేసి మాగంటి సునితమ్మను గెలిపించాలని అభ్యర్థించారు.

Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com